# "అత్యున్నత సస్యమిత్ర సమాఖ్య (ASMS)"

**ఉద్దేశ్యముః -** ఏ.ఎఫ్.ఎకాలజీ సంస్థ తన ప్రాజెక్టు కార్యక్రమాలను ప్రాజెక్టు ఏరియాకు సంబందించిన ప్రజా సంఘాలతో వివిధ స్థాయిలలో కలిసి భాగస్వామ్య పద్దతిలో చేపట్టుతున్నది. ప్రాజెక్టు విజయవంతం కావడంలో లక్షిత రైతు కుటుంబాల భాగస్వామ్యం అతి ముఖ్యమైనది అని, లేకున్నచో సాధించే పురోగతి ఎక్కువ కాలం మనగలగదు అని సంస్థ గట్టిగా నమ్ముతున్నది. చేపట్టే కార్యక్రమాల ఎంపిక, వాటి అమలు మరియు పర్యవేక్షణలో రైతుకుటుంబాల భాగస్వామ్యం మరియు పారదర్శకత ద్వారా కార్యక్రమాలు ఫలవంతం కావడానికి సంస్థ 'PPIME' - "భాగస్వామ్య పద్దతిలో ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ మరియు మూల్యాంకనం" అనే పద్దతిని ప్రవేశపెట్టినది. ఇందులో భాగంగా వివిధ స్థాయిలలో ప్రజాసంఘాలను ఏర్పాటుచేసి వాటితో ఉన్నతమైన "అత్యున్నత సస్యమిత్ర సమాఖ్య-ASMS" ఏర్పడినది.

**నిర్మాణము :** ప్రజా సంఘాల భాగస్వామ్యాలు ప్రతి స్థాయిలో పటిష్టం చేయడాని కోసం సంస్థ తన నిర్మాణానికి సమాంతరంగా ప్రజాసంఘాలను గ్రామస్థాయిలో సస్యమిత్ర సంఘం (SMG) మరియు గ్రామ సస్యమిత్ర సమాఖ్య(GSS) గాను, మండల స్థాయిలో మండల సస్యమిత్ర సమాఖ్యగాను, వీటన్నింటికీ ఉన్నతమైన ప్రజాసంఘంగా "అత్యున్నత సస్యమిత్ర çÜÐ˜ాఖ్యను" ఏర్పాటు చేయడమైనది.

**అత్యున్నత సస్యమిత్ర సమాఖ్య (ASMS)_నిర్మాణము**



8 మండలాలనుండి మండలానికి 5 మంది చొప్పున 40 మంది, వాటర్‌షెడ్ గ్రామ కమిటీల ప్రతినిధులు 5 మంది మరియు 5 మంది ఆదర్శ రైతులతో కలిపి మొత్తం 50 మంది సభ్యులు గలదిగా ఏ.యస్.యమ్.యస్. ఏర్పడినది. ప్రాజెక్టు కార్యక్రమాలలో ఏ.యస్.యమ్.యస్. పాత్ర అతి ముఖ్యమైనది మరియు విలువైనది. దీనికి కారణం ఏ.యస్.యమ్.యస్. ప్రజాసంఘాలన్నింటికీ ప్రాతినిధ్యం వహించడమేకాక జిల్లాలోని మెట్టరైతులందరి తరపున ఏర్పడిన అతిపెద్ద సంఘంగా పరిగణించగలగడం. ప్రస్తుతం ఈ సమాఖ్య దాదాపు 30 వేల మంది రైతుల సభ్యత్వం కలదిగాను, 230 గ్రామాల రైతు నాడిగాను తయారైనది.

**ఏ.యస్.యమ్.యస్. పాత్ర :-**

- జిల్లావ్యాప్తంగా వేల మంది రైతులు, ముఖ్యంగా వర్షాధార రైతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సమాఖ్య పరస్పర సహకారం అనే పునాదిపై స్వయం సహాయం అనే సూత్రంతో తమ సమస్యలకు తామే శాశ్వత పరిష్కారం కోసం పాటుపడుతుంది.
- ఏ.ఎఫ్.ఎకాలజీ సంస్థ కార్యక్రమాలను రైతుల భాగస్వామ్యంతో చేపట్టడం జరుగుతున్నది. ఈ భాగస్వామ్యంలో ఏ.యస్.యమ్.యస్. ప్రథమంగా మరియు ముఖ్య భాగస్వామ్యాన్ని వహిస్తుంది.
- ఏ.ఎఫ్.ఎకాలజీ ప్రయోగం చేపట్టి, సంతృప్తికర స్థాయిలో ఫలితాలు అందించిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో రైతులు సులువులుగా పాటించగలిగేవి, మెరుగైనవి మరియు సుస్థిరమైనవిగా చేయడంలో ఈ సమాఖ్య తన ప్రముఖ పాత్రను పోషిస్తున్నది.
- 2013 సం॥లో ఏర్పడిన సమాఖ్య మొదటి సం॥లో కార్యక్రమాల ప్రణాళికలో, చురుకైన పాత్రను వహించినది. సమాఖ్య ఏ.ఎఫ్.ఎకాలజీ కోర్‌టీంతో కలిసి సమావేశాలలో వివిధ కార్యక్రమాల ఎంపికలో, ప్రణాళికలో రైతుల తరపున కష్టనష్టాలను సమర్థవంతంగా తెలిపి ఆ కార్యక్రమాలు సరైన ఫలితాలు ఇచ్చే వాటిగా తీర్చి దిద్దుతున్నది.
- 2014 సం॥లో సమాఖ్య సభ్యులు కార్యక్రమాల ప్రణాళికతోపాటు వాటి అమలు మరియు పర్యవేక్షణలో భాగస్వామ్యం వహిసున్నారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో మరియు ప్రాజెక్టు స్థాయిలో జరిగే మానిటరింగ్‌లలో పాలుపంచుకోనున్నారు.
- అంతేకాక, ఇప్పటి వరకు అనంతపురము జిల్లా వర్షాధార రైతుల సమస్యలను ప్రభుత్వాలకు వినిపించగలిగిన సంస్థలు లేని లోటును పూరించడంలో ఏ.యస్.యమ్.యస్. తన వంతు పాత్రను నిర్వహించబోతున్నది.
- భారీ సదస్సులు నిర్వహించడం ద్వారాను, అవసరమైన సందర్భాలలో, అనువైన వేదికలలో వేలమంది రైతుల ప్రాతినిధ్యంతో "అనంత రైతు గొంతు"గా తన వాణిని వినిపిస్తుంది. తద్వారా సమస్యలను గుర్తించడము,

  సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను ప్రాజెక్టు ప్రయోగాల ద్వారా సూచించడం, విజయవంతమైన మార్గాలకు, ప్రయోగాలకు ప్రజల, రైతుల, సంఘాల మద్దతు కూడగట్టుకొని ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగినదిగా కృషి చేస్తుంది.
- తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి ప్రయోజనం కలిగే కార్యక్రమాలను రూపొందించడములో సభ్యులు తమ స్థానిక, వారసత్వ జ్ఞానాన్ని కలిపి అత్యుత్తమ ఫలితాలు సాధించడములో పాత్ర పోషిస్తున్నారు.

**ఏ.యస్.యమ్.యస్. సమావేశము :-**

అత్యున్నత సస్యమిత్ర సమావేశము 10వ తేదీ జూన్, 2014 న ఎ.ఎఫ్.ఎకాలజీ సెంటరు ప్రధాన కార్యాలయం, అనంతపురంలో జరిగినది. ఈ సమావేశానికి 8 మండలాల నుండి సమాఖ్య ప్రతినిధులు, వాటర్‌షెడ్ కమిటీ ప్రతినిధులు, ఆదర్శరైతులు మొత్తం 64 మంది (ఇందులో 26 మంది మహిళలు), ఏరియా స్థాయి సిబ్బంది, సెంట్రల్ టీం మరియు డైరెక్టరు పాల్గొన్నారు.

సమావేశములో సుస్థిర వ్యవసాయ ముఖ్య అధికారి డా।। యల్లమందారెడ్డి గారు 2014-15 సం।।లో ప్రయోగక్షేత్రాలు, బెట్ట, కరువును ఎదొర్కొనేందుకు చేస్తున్న ప్రయోగాలను వివరించారు. సభ్యులు ఈ విషయాలపై తమ అభిప్రాయాలను పంచుకొంటూ నమూనాలో అనప, నువ్వులు, ప్రత్తి వంటి రకాలు ప్రయత్నించడము, ఫారమ్‌పాండ్‌ల నిర్మాణంపై తమ సూచనలు, ప్రతిపాదించిన టెక్నాలజీలో మార్పుచేర్పులు సూచించారు.

సభ్యుల నుండి వచ్చిన సలహాలు, సూచనలు :-

1. విత్తనోత్పత్తి కార్యక్రమం కోసం బ్రీడర్/ఫౌండేషన్ విత్తనం పొందిన ప్రాజెక్టు రైతుల నుండి పంట కోత తరువాత అప్పటి మార్కెట్ ధరకు 25% అదనంగా చెల్లించి విత్తనాలను కొనుగోలు చేసి రాబోయే సంవత్సరంలో వీటినే విత్తనాలుగా పంపిణీ చేయాలి.
2. అనుములను నమూనాలో అంతర పంటగా చేర్చాలి
3. పి.యస్.యస్ సభ్యులతో ఏర్పడే " అనంత రైతు గొంతు " కు బలము, విలువ పెంచుకోవాలి.
4. సభ్యులు ముఖ్యంగా వారి గ్రామాలలో కార్యక్రమాలు 100% పూర్తి నాణ్యతతో పరస్పర సహకారంతో పూర్తి అయ్యేలా చొరవ తీసుకోవాలి.
5. కషాయాలకు అవసరమయ్యే చెట్లు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉండేలా పెంచాలి.
6. వీలయిన చోట్ల చెరువులు నీటితో నిండినప్పుడు సమిష్టి చేపల పెంపకం పై ప్రయత్నం చేయాలి.
7. అవకాశం ఉన్న రైతులు జీవామృతం, ఘనజీవామృతం, తయారీ కోసం పని చేయాలి. రైతుల వద్ద నుండి ఉమ్మడి వినియోగం కోసం తయారీ/అమ్మకం ఏర్పాట్లకై పని చేయాలి.
8. మెట్ట భూముల రైతుల కోసం మాత్రం ముంగారులో వీలయినచోట్ల కూరగాయ విత్తనాలు పంపిణీ చేయాలి.
9. గ్రామీణ ఔత్సాహిక వ్యాపారులు, రైతులు సంఘాల ద్వారా చిరుధాన్యాల మార్కెటింగ్ పై పని చేయాలి.

**డా।।వై.వి.మల్లారెడ్డి**
**డైరెక్టరు, ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటరు.**
**అనంతపురం.**